క్లుప్తంగా

బీటీరోడ్డు నిర్మాణంపై హర్షం



నిర్మాణం పూర్తయిన బీటీరోడ్డును పరిశీలిస్తున్న కాలనీవాసులు

మీర్‌పేట: హెచ్‌ఎండీఏ నిధులు రూ.70లక్షలు మంజూరు చేయించి బీటీరోడ్డు వేయించిన ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతికి మీర్‌పేట నందిహిల్స్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రోడ్ నెం–1, 2లో పూర్తయిన బీటీరోడ్డును కాలనీ ప్రతినిధులు మంగళవారం పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నందిహిల్స్ ఫేజ్–1 అధ్యక్షులు అర్థం శ్రీనివాస్ గుప్తా, జగన్‌మోహన్‌రావు, దుర్గయ్య, బాల్‌రాజు, శేఖర్, శ్రీనివాసచారి, నగేశ్ యాదవ్, వెంకటేశ్, వెంకటాద్రి యాదవ్, రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్‌పై విమర్శలు సరికాదు'

కందుకూరు: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని విలన్ అని కేసీఆర్ అనడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాణాప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్ విమర్శించారు. ఈ మేరకు మండల పరిధిలోని లేమూరులో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. ఉద్యమంలో 1200ల మంది బలిదానం చేసుకున్న వారిని కేసీఆర్ సీఎం అయిన తర్వాత పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఫాంహౌస్‌లో ఉండి అసెంబ్లీకి రాని వారు కూడా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అందరి మేలు కోరేలా పథకాలు అమలు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.భాస్కర్, ఎండీ రహీమ్, జి.దేవేందర్, కె.కిషన్, జి.రమేశ్, ఎం.లక్ష్మయ్య, జి.గణేష్, ఎం.రవి, కె.మైసయ్య, యాదగిరి రెడ్డి, ఎస్.వెంకటేశ్, ఎం.వెంకటేశ్, సాయికిరణ్, రాజభూషణం, బలవంత్, రాములు, రాజు, మహిపాల్ పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మకు పూజలు



భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మతల్లి భక్తులుకు కొంగు బంగారంలా మారింది. మంగళవారం అమ్మవారికి ఇష్టమైనరోజు కావడంతో దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలో ఉన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు, బోనం నైవేద్యం సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ మోహన్‌రావు, సిబ్బంది మీగడ కాశీనాథ్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కాంట్రాక్టర్ సకాలంలో పనులు పూర్తిచేసి కాలనీవాసుల ఇబ్బందులు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ విగ్నేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, కాలనీల నాయకులు మోహన్‌రెడ్డి, హరీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాత్మా బసవేశ్వర జయంతి

ఇబ్రహీంపట్నం: మహాత్మా బసవేశ్వరుడి 892వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఆయన విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే స్థానిక శ్రీభవాని నాగలింగేశ్వరాలయంలో పూజలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని సంఘం సభ్యులు కోరారు.

నిలువ నీడలేదు.. బస్టాపుల్లో షెల్టర్‌లేదు.!

- ఎండలోనే బస్సుల కోసం ఎదురుచూపులు
- అవస్థల్లో ప్రయాణికులు



హైదర్‌గూడ చౌరస్తాల్లో బస్‌షెల్టర్ లేకపోవడంతో ఎండలో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

అత్తాపూర్: ప్రయాణికుల సౌకర్యార్థ కోసం ఏర్పాటు చేసిన బస్టాప్‌లలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు బస్సు వచ్చేంత వరకు బస్టాప్‌ల్లో నిలబడాల్సిన పరిస్థితి. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న బస్టాపుల్లో 90శాతానికి పైగా ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయకపోవడంతో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాప్‌ల్లో మహిళా ప్రయాణికుల కోసం బాత్‌రూమ్ ఫెసిలిటీ కల్పించాలని పలువురు ప్రయాణికులు సూచిస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలి

బస్టాప్‌లోనే ప్రైవేటు వాహనాలు, ఆటోవాలాలు తిష్ట వేయడంతో ప్రయాణికులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు కూడా నిర్వహించాలని ప్రయాణికులు కోరుతున్నారు. హైదర్‌గూడ, అత్తాపూర్, శివరాంపల్లి, ఉప్పర్‌పల్లి చౌరస్తా బస్టాపుల్లో యుద్ధప్రతిపాదికన బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. బస్టాపులు మత్రమే ఏర్పాటు చేయడం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చూసుకుంటుందని... ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయడం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చూస్తుందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. నగరాభివృద్ధి కోసం ఆస్తిపన్నులు వసూలు చేస్తున్న జీహెచ్‌ఎంసీ పట్టించుకోకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ మున్సిపల్ పరిధిలో 90 శాతంపైగా ట్యాక్స్ వసూలు అయ్యింది. ప్రజలకు అభినందనలు తెలపడంతో పాటు బస్టాప్‌లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎండలో వేచి ఉంటున్నాం..



ఓ వైపు ఎండలు మరో వైపు వడగాల్పులతో ప్రయాణికులు ఇబ్బందులకు గురరవుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఆర్టీసీ బస్సు కోసం ఎదురు చూడడానికి చాలా చోట్ల బస్‌షెల్టర్లు లేవు. నిలువ నీడ లేక ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు చెట్లను, దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు.

– రాచూరి రాజశేఖర్, హైదర్‌గూడ

ఎన్ని ఇబ్బందులు పెట్టినా సభ జయప్రదమైంది

ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సబితారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా రజతోత్సవ సభ విజయవంతమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశమై సభ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సభ ద్వారా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపిందని, మరో మూడేళ్లు ప్రజల పక్షాన పోరాడుదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నక్సలైట్ల సమస్యపై కేసీఆర్ ప్రస్తావించడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏదీ పూర్తిస్థాయిలో అమలుకాలేదని, గత ప్రభుత్వ పథకాలే ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పలేని పరిస్థితిలో మంత్రులు, నాయకులు ఉన్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుడు కేసులు బనాయించిన బీఆర్‌ఎస్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ అబ్దుల్‌రవూఫ్



ఇందిరా శోభన్‌తో కాంగ్రెస్ నాయకులు

పహాడీషరీఫ్: గత ప్రభుత్వ హయాంలో ప్రజాసమస్యలపై పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని కాంగ్రెస్ పార్టీ జల్‌పల్లి మున్సిపల్ సీనియర్ నాయకుడు సయ్యద్ అబ్దుల్ రవూఫ్ అన్నారు. ఉస్మాన్‌నగర్‌లోని బురాన్‌ఖాన్ చెరువు ముంపు విషయంలో నిరసన తెలిపినందుకుగాను పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్, ఉజ్మా షకీరా, రవూఫ్ సహా ఎనిమిది మందిపై కేసులు నమోదయ్యాయన్నారు. ఈ క్రమంలో ఆమెతో పాటు జల్‌పల్లి నాయకులు రవూఫ్, ఎం.ఏ.బారీలు అడ్వకేట్ ఉదయ్‌కిరణ్‌తో కలిసి మంగళవారం రంగారెడ్డి జిల్లా కోర్టుకు హాజరయ్యారు. కుట్రపూరితంగా పెట్టిన ఈ కేసులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ చూపి కొట్టేసేలా చూడాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని వరంగల్ సభలో గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్.

కందుకూరు: కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దెబ్బడగూడ, మీర్‌ఖాన్‌పేట, సార్లరావులపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురేందర్, యుగేందర్‌గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు ఏ.సత్యనారాయణ, ఎండీ అఫ్జల్‌బేగ్, సులేమాన్, అజ్జు, శ్రావణి, ప్రశాంతిపాండురంగారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఇళ్ల మధ్య పారుతున్న మురుగు



కాలనీలో ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు

యాచారం: మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ నీరు ఏరులై పారుతుంది. కొద్ది రోజులుగా డ్రైనేజీ కాల్వలు నిండి కాలనీల్లోని ఇళ్ల మధ్యన పారుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య పేర్కొన్నారు. దీంతో దుర్వాసన వచ్చి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. తీవ్ర ఉక్కపోతకు రాత్రిళ్లు మిద్దెలపై నిద్రపోతుంటే దుర్వాసనను భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 2009–10 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుక్నునారు. రోజంతా ఆటాపాటలతో సంతోషంగా గడిపారు. వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వారందరూ ఒకరినొకరూ అగిడి తెలుసుకున్నారు. అనంతరం అప్పటి ప్రధానోపాధ్యాయుడు గౌరీశంకర్‌తో పాటు ఉపాధ్యాయులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇబ్బందుల్లేకుండా పనులు పూర్తి చేయాలి



పనులు ప్రారంభోత్సవం పాల్గొన్న జీహెచ్‌ఎంసీ అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ హరిపురి కాలనీ రోడ్డు–1లో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ అసోసియేషన్ సభ్యులు గత ఎన్నికల ముందు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకురాగా రూ. 20 లక్షలతో టెండర్‌ను మంజూరు చేయగా మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ శర్మ మాట్లాడుతూ.. ఈ పనులు పూర్తయితే మురుగు సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్యాంగుప్తా, పెద్ది శ్రీనివాస్ గుప్తా, మురళి, కృష్ణమూర్తి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, యాదగిరి, వంశీ, అనిలకుమార్, యాదగిరి రెడ్డి, సుంకర రవి, రంగాచారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే



చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లోని బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ సెంటర్–2లో టీచర్ అనిత ఆధ్వర్యంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, పోషన్ ట్రాకర్ రూప, నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, హేమలత హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్‌ను ముగించిన ఐదేళ్లలోపు చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి వీరిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని టీచర్ అనిత పేర్కొన్నారు. సీడీపీవో కవిత మాట్లాడుతూ..చిన్నారుల విద్యారంభానికి ఇదోక ముఖ్యమైన మైలురాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, మాధవి, రత్న, సంగీత తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో నీటి సౌకర్యం కల్పించండి

ఆమనగల్లు: మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం మిషన్ భగీరథ నీరు అందించాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ శంకర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. వివిధ గ్రామల నుంచి రైతులు వ్యవసాయ మార్కెట్ యార్డుకు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నీరు అందించాలని ఆయన కోరారు. అలాగే మార్కెట్ యార్డు ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలకు బల్బులు ఏర్పాటు చేయాలని సూచించారు.

మైలార్‌దేవ్‌పల్లిని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతున్నాం



దుర్గానగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లిని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతున్నామని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుర్గానగర్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా వేయాల్సిన సీసీ రోడ్డు పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..అధికారులు త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు కాంట్రాక్టర్‌లతో మాట్లాడి పనులను చేపటేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, సురేందర్‌రెడ్డి, బబ్లూ, జనార్దన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్, కాంట్రాక్టర్ నాయక్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడిపై ఆరా

గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ



తాడిపర్తిలో బోరుబావిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం: ఎండల వేళ మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. తాడిపర్తి, కుర్మిద్ద, నక్కర్తమేడిపల్లి తదితర గ్రామాల్లోని ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజు, ఏఈలు సుభాష్, కార్తీక్‌లతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించారు. మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా సరఫరా అవుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పలుచోట్ల నీళ్లు రావడం లేదని స్థానికులు మొర పెట్టుకున్నారు. ఎండిపోయిన నీటి ట్యాంకులను చూయించారు. గ్రామాల్లో బోరుబావుల నీళ్లయిన సరఫరా చేసి దాహార్తి తీర్చాలని ఎంపీడీఓకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నీటి ఎద్దడి సమస్య లేకుండా కృషి చేస్తామన్నారు. ఎండల తీవ్రత మరో రెండు నెలల పాటు కొనసాగే అవకాశం ఉండడంతో మిషన్ భగీరథ నీళ్లతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. అలాగే గ్రామాల్లోని బోరుబావులకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

బెల్లి లలిత ఆశయ సాధనకు కృషి



కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

మంచాల: మలి దశ తెలంగాణ ఉద్యమకారిణి బెల్లి లలిత ఆశయ సాధనకు కృషి చేయాలని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మంచాల మండల యువజన సంఘం అధ్యక్షుడు కసరమోని రాజేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో బెల్లి లలిత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనాడు తెలంగాణ ఆత్మ గౌరవం, అస్తిత్వం కోసం ఆంధ్రా పాలకుల అవమానాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన నాయకురాలన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా ఊరూరా తిరుగుతూ ఉద్యమాన్ని రగిలించిన యోధురాలు అన్నారు. ఆమె ఆశయ సాధనకు ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఐలయ్య, వెంకటేశ్, యాదయ్య, ఐలేశ్, మల్లేశ్, ప్రశాంత్‌యాదవ్, సత్యం, శివ, మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవం.. బ్రహ్మోత్సవం



అష్టలక్ష్మి దేవాలయంలో ప్రత్యేక హోమం

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం, ఆర్‌కేపురం డివిజన్ పరిధి వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో 29వ (ఏకోనత్రింషత్) ఇష్టి సహిత బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వివిధ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ, బాలభోగ మంగళాశాసనం, తీర్థ ప్రసాదగోష్టి, ఇష్టి యాగశాలలో పూజలు, లక్ష్మీనారాయణ ఇష్టహవనం, ప్రధాన యాగశాలలో మూర్తి కుంభస్థాపన, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హవనం, నిత్య పూర్ణాహుతి, ధ్వజారోహణ, బలిహరణ, శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణ తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోమ సురేష్ కుమార్, ఫౌండర్ చైర్మన్ గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, సభ్యులు దాచేపల్లి శ్రీనివాసు, గౌరీశెట్టి అరుణ్ కుమార్, చిలుక ఉపేందర్ రెడ్డి, ఉమాపతిరావు, సుదర్శన్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు



స్వామివారి పల్లకి సేవ